# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



మంగళవారం 15 జూలై 2025 పేజీలు : 10


## దళిత నేత దారుణ హత్య.

### సంఘటన స్థలంలో తుపాకీ బుల్లెట్లు....

### అనిల్ మృతి తో మండలంలో విషాద ఛాయలు....







**కొల్చారం మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 14:**

దళిత నేత కాంగ్రెస్ నాయకుడు మరెల్లి అనిల్ (28) సోమవారం రాత్రి మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో అనిల్ ను దారుణంగా హత్య చేసినట్లు స్థానికులు దళితులు తెలిపారు. హైదరాబాద్ గాంధీభవన్ నుండి పైతర గ్రామానికి వస్తున్న సమయంలో వెంటాడి వరిగుంతం సమీపంలో హత్య చేసినట్లు తెలిసింది. సంఘటన స్థలం వద్ద తుపాకీ తూటాలు కనుగొన్నట్లు సమాచారం. వెంటనే మెదక్ కేర్ ఆసుపత్రి కి తరలించగా ఫలితం లేకపోవడం తో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాలు అభిమానులు భారీ ఎత్తున ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన నెలకొంది. సంఘటన పై పోలీసులు సమగ్ర విచారణ జరుపు తున్నామని వివరించారు.మంచి యువనేత ఇలా తుపాకీ గుళ్లకు బలి కావడం తో జిల్లా కాంగ్రెస్ నేతలు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ లు దళిత సంఘాల నేతలు,దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అప్రమత్తం అయినా జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మర విచారణ చేపట్టింది.

## పొలంలో మొలసిన తుంగను వెంటనే తొలగించాలి

హుస్నాబాద్ పట్టణం లోని 7 వార్డు లోని పాత పోస్ట్ ఆఫిస్ వెనుక భాగంలో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూమిలో మొలసిన తుంగతో వార్డు ప్రజలు పలు తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి కోరారు. సోమవారం వార్డు ప్రజలు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగ మీది దూది పువ్వు లగా ఏర్పాడి గాలితో అది కొట్టుకపోతు ఆ భూమి చుట్టూ ఉన్న ఇల్లలోకీ చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.



## చెరువులు నింపని వాన



**మెదక్ కలెక్టరేట్**

జిల్లాలో గతేడాది ఈ సమయానికి 171 మి.మీ వర్షం కురవగా, ఈఏడాది ఇప్పటివరకు 142.3 మి.మీ వర్షపాతం నమోదైంది. కానీ ఎక్కడా చెరువులు, కుంటల్లో నీరు చేరలేదు. కాగా మేలో కురిసిన భారీ వర్షాలతో భూగర్భజలాలు మెరుగుపడ్డాయి. దీంతో బోర్లలో నీటి ఊటలు పెరిగాయి. వాటిపై ఆధారపడిన రైతులు ప్రస్తుతం వరి సాగు చేస్తున్నారు. చెరువులు, కుంటలు, వర్షాలపై ఆధారపడిన వారు దుక్కులు దున్ని ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వారం రోజుల క్రితం వర్షాలు కురిసినప్పటికీ ఆశించిన స్థాయిలో పడలేదని రైతులు వాపోతున్నారు. నాట్లు వేసేంత నీరు రాలేదని చెబుతున్నారు. జూన్ నుంచి ఇప్పటివరకు 142.3 మి.మీ వర్షం పడింది. అది కూడా భారీగా కాకుండా విడతల వారీగా కురిసింది. ఇదే సమయంలో ఎండలు మండుతుండటంతో ఎక్కడికక్కడే వర్షం నీరు ఆవిరైపోతుంది. దీంతో జిల్లాలోని ఒక్క చెరువు, కుంట పూర్తిస్థాయిలో నిండలేదు. కాగా జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు కొల్చారం మండలంలో అత్యధికంగా 193 మి.మీ వర్షం కురవగా, మనోహరాబాద్ మండలంలో అత్యల్పంగా 53 మి.మీ కురిసింది. మొత్తం 2,694 చెరువులు ఉండగా, ఒక్క చెరువు కూడా పూర్తిస్థాయిలో నిండలేదు.

**జిల్లాలో పంటల సాగు ఇలా..**

జిల్లాలో వరి సాగు అంచనా 3,05,100 ఉండగా, ఇప్పటివరకు 7 వేల ఎకరాల్లో మాత్రమే సాగైంది. మరో 11 వేల ఎకరాలకు రైతులు నారుపోసి నాటు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆరుతడి పంట అయిన పత్తి అంచనా 37,200 కాగా, ఇప్పటివరకు 33 వేల ఎకరాల్లో సాగు చేశారు. అలాగే మొక్కజొన్న 2,640 ఎకరాల అంచనా ఉండగా, ఇప్పటివరకు కేవలం 600 ఎకరాల్లో సాగైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం

**ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ లకు దూరంగా ఉండాలి**

**చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు**

**హుస్నాబాద్ ఏసిపి సదానందం**



**హుస్నాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి):** యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం అని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. నూతనంగా నియామకమై విధులలో కొనసాగుతున్న హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కానిస్టేబుళ్లకు సోమవారం హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి, క్రమశిక్షణ, ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, డిపార్ట్మెంట్ లో నడుచుకోవాల్సిన విధానం గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. చెడు వ్యసనాలకు వెళ్లి ఆర్థిక క్రమశిక్షణ కూలిపోతే వేరే వేరే ఆలోచనలు వస్తాయన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదన్నారు. డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీకు కేటాయించిన గ్రామాలకు వారానికి మూడు నాలుగు సార్లు వెళ్లి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిగా పెట్టాలని తెలిపారు.

# కార్తెలు కరుగుతున్న ..వరుణుడి కరుణ లేదాయే

**- తూకం పోసి ఆకాశం వైపు చూస్తున్న అన్నదాతలు**

**- చెరువు, కుంటలు వెలవెల**

**- అదును దాటుతుందని రైతుల ఆందోళన**




**జగదేవపూర్: జూలై 14(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలోని మొత్తం 29 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల్లో 42 చెరువు, కుంటలు ఉన్నాయి. తిగుల్ రాయవరం గ్రామాల మధ్య రాచకట్ట జలాశయం ఉంది. అలాగే ధర్మారం గ్రామంలో బోరబండ ప్రాజెక్ట్ ఉన్నది. కాగా ఈసారి వర్షాలు సకాలంలో కురువకపోవడంతో గ్రామాలు చెరువు కుంటలు వెలవెలబోతున్నాయి. రాచకట్ట జలాశయం కింద వందల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. కానీ నేటికీ భారీ వర్షం కురువకపోవడం చెరువు కుంటలు నెర్రెలు బారుతున్నాయి. గ్రామాల్లో రైతులు తూకం పోసి వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. కార్తెలన్ని కరిగిపోతున్న చినుకు జాడలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది భారీ వర్షాలు ముందే కురవడంతో అన్నదాతలు పంటలపై ఆశలు పెంచుకున్నారు. ముందస్తుగానే రోహిణి కార్తెలో భూములను చదును చేసి పత్తి పంటలను సాగు చేశారు. వరి పంట సాగు కోసం తూకాలు పోశారు. అనంతరం మృగశిర, ఆరుద్ర కార్తెలు పూర్తయిన నేటికీ భారీ వర్షాలు లేకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు బావుల కింద రైతులు కొంత భాగం వరి నాట్లకు సిద్ధం చేస్తున్నారు. అయినప్పటికీ అనుకూలంగా వర్షాలు లేకపోవడంతో బోరుబావులో కూడా భూగర్భ జలాలు తగ్గిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లేస్తే కాలం ఇలాగే ఉంటే వేసిన వరి నాట్లు ఎండిపోయే పరిస్థితి ఉంటుందని రైతులు చెప్తున్నారు. దీంతో జగదేవపూర్ మండలంలో ఏ గ్రామంలో కూడా నేటి వరకు వరినాట్లు ముందుకు సాగడం లేదు. జగదేవపూర్ మండలంలో వానాకాలంలో పది వేల వరకు వరి సాగు అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. అలాగే జిల్లాలో మూడు లక్షలకు పైగా వరి సాగు అవుతుందని, ఇప్పటి వరకు లక్ష వరకు మాత్రమే వరి సాగు అయిందని జిల్లా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. చెరువు, కుంటలు వెలవెల... మండలంలోని చాలా గ్రామాల్లో చెరువు కుంటలు నీరు లేక వెలవెల పోతున్నాయి. రాచకట్ట జలాశయంలో నీరులేక వెలవెలబోతుంది. అలాగే మునిగడప, తిగుల్, జగదేవపూర్, చాట్లపల్లి, చిన్న కృష్ణాపూర్, తిమ్మాపూర్, రాయవరం, వట్టిపల్లి, ఇటిక్యాల తదితర గ్రామాల్లో చెరువులన్నీ వర్షాలు లేక చెరువు కుంటలు కళ తప్పుతున్నాయి. వర్షం వస్తేనే వరి నాట్లు కొనసాగుతాయని రైతులు చెప్తున్నారు. మే నెలలో కురిసిన వర్షం జూన్ జూలైలో ఇప్పటివరకు కురవలేదని ఈ నెలలో కూడా ఇలాగే ఉంటే అన్నదాతలు ఆశలు యాడిఆశలేనని చెబుతున్నారు. కాలం ఇలాగే ఉంటే రైతుల పరిస్థితి ఘోరంగా ఉంటుందని, పెట్టిన పెట్టుబడి కూడా కష్టమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కోసం చూస్తున్నా.. చంద్రయ్య, రైతు నారు పోసి పక్షం రోజులు దాటినా నేటికి భారీ వర్షం లేదు. బోరుబావుల్లో నీటి శాతం తగ్గింది. బోరు సాయంతో కొంత భాగం భూమిని వరి నాటుకు సిద్ధం చేసిన. వర్షం కురిస్తేనే పూర్తిస్థాయిలో వరి నాటు వేయడం జరుగుతుంది. లేకపోతే పరిస్థితి ఇలాగే ఉంటే రైతుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. వర్షాలు కురుస్తాయి.. వసంతరావు, ఏఓవర్షాలు కురుస్తాయి. రైతులు ఆందోళన చెందవద్దు. వరి నాట్లకు ఆగష్టు వరకు సమయం ఉంది. తొందరపడి రైతులు కొద్దిపాటి నీటి వసతితో వరి సాగు వేయవద్దు. బోరుబావుల రైతులు నీటి వసతి మేరకు నాట్లు వేసుకోవచ్చు.

## పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్

**బెంగళూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్థిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే? హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్థిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. హిందీ నేర్చుకోవడం వలన వచ్చిన నష్టం ఏమీ లేదు. నార్త్ ఇండియాలో సౌత్ విద్యార్థులు, ఉద్యోగులు హిందీ రాక పడే బాధలు తెలిస్తే ఇలా మాట్లాడరు.. అంటూ పవన్ కళ్యాణ్ కి కొందరు మద్దతు ప్రకటిస్తున్నారు.కాగా పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పై ఘాటైన విమర్శలు చేశాడు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ కి సంబంధించిన వీడియో షేర్ చేసిన ప్రకాష్ రాజ్? 'మరీ ఈ రేంజ్ కి అమ్ముకోవడమా.. ఛీ ఛీ' అని కామెంట్ పోస్ట్ చేశాడు. బీజేపీ పార్టీకి పవన్ కళ్యాణ్ తొత్తుగా మారాడనే అర్థంలో ప్రకాష్ రాజ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్ ట్వీట్ వైరల్ గా మారిందిగతంలో కూడా పలుమార్లు పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలను ప్రకాష్ రాజ్ వ్యతిరేకించారు. బీజేపీ విధానాలతో పూర్తిగా విభేదించే ప్రకాష్ రాజ్.. ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ ఉంటారు. ఒక శాతం ఓటు బ్యాంకు లేని బీజేపీతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని గతంలో ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. ఇక తిరుమల లడ్డు వివాదంలో సైతం పవన్ కళ్యాణ్-ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడిచింది.

## 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

**హైదరాబాద్ :** దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్‌లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్‌లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్‌సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్‌లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్‌లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ.1,15,180, డబుల్ షేర్ అయితే రూ.1,17,975, సింగిల్ షేర్ అయితే రూ.1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్‌లో రూ.1,37,325, డబుల్ షేర్ రూ.1,40,120, సింగిల్ షేర్ అయితే రూ.1,59,690 అవుతుంది.ఏసీ 1 టైర్ అయితే రూ.1,63,585 కి ట్రిపుల్ షేర్, డబుల్ షేర్ అయితే రూ.1,66,380, సింగిల్ షేర్ అయితే రూ.1,85,950 అవుతుంది. అదే 5 ఏళ్ల నుంచి 11 ఏళ్ల

# ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవల్ని వినియోగించు కోవాలి

జిల్లా అదనపు ఎస్పీ.శ్రీ. ఎస్.మహేందర్



మెదక్ (ప్రజాజ్యోతి) జూలై 14: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

కల్హేర్ ర్. 14.జూలై. ట(ప్రజాజ్యోతి)ఈ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంబి లో అన్ని మండల కేంద్రాలకు చెందిన ఇందిరా మహిళా శక్తి మహిళల అద్వర్యంలో నిర్వహిస్తున్న స్ట్రీట్ ఫెస్టివల్ నునారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని నిర్వహిస్తున్న చిరు వ్యాపారులతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో ఎక్కువ మంది ప్రజలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారికోసం ప్రభుత్వం మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహించే విధంగా ఉండాలని స్ట్రీట్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చమని ఈ ఎమ్మెల్యే అన్నారు తదనంతరం ఎమ్మెల్యే చిరు వ్యాపారుల వద్ద కు వెళ్లి వారి ఉపాధి ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల కోసమే కార్డెన్ సెర్చ్

డిఎస్పీ ప్రసన్నకుమార్




అల్లాదుర్గం జూలై 14 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. శాంతిభద్రతల కోసం కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో సోమవారం వేకువజామున 5 గంటల నుండి కార్డెన్ సెర్చ్ పోలీసులు నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని ఆధార్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తున్న, నివసిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల కర్తవ్యం అని ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం పాటుపడతారని పేర్కొన్నారు. అనంతరం సీఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ, సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, డ్రగ్స్ గంజాయి నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మంచి కోసమే ఫోన్లను ఉపయోగించాలని అనవసర యాప్లను డౌన్లోడ్ చేయరాదని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలు రెండు బులోరా వాహనాలు స్వాధీనం చేసుకున్నారు, సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, వివిధ మండలాల పదిమంది ఎస్సైలు, 110 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ లకు

శ్రీ కాళికా దేవి బోనాల ఆహ్వాన పత్రికను అందించిన జిల్లా అధ్యక్షులు





మెదక్ (ప్రజాజ్యోతి ) జూలై 14: మెదక్ పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో ఈనెల 18 నుండి 20 వరకు జరిగే శ్రీ కాళికాదేవి బోనాల జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పూన. రవి చారి, సంఘం సభ్యులు కలసి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కాళికాదేవి బోనాల జాతర కు రావాల్సిందిగా కోరారు.వీరితో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, పాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్. మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, నాయకులు బట్టి. ఉదయ్, సాయ గౌడ్, మరియు విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవి చారి, సభ్యులు రవీందర్ తదితరులు ఉన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



కల్హేర్ ర్. 14.జూలై. ట(ప్రజాజ్యోతి)ఈ నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని వెంకటాపూర్ గేట్ దగ్గర లోని అటవీశాఖ కార్యాలయం లో ఈరోజు వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటిన లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కార్,మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్, తహేర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివేకానంద మాజీ కౌన్సిలర్, పండరి రెడ్డి,రామ కృష్ణ మాజీ ఎంపీటీసీలు, నరేష్ యాదవ్,శంకర్ ముదిరాజ్,కిషన్ నాయక్, అటవీశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేట మహంకాళి ఆలయ కమిటీ సభ్యులను తెలంగాణ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ సభ్యులను నియమించడం జరిగింది



దోమకొండ యాదగిరి మర్కు గంగా రాములు పిట్ల ప్రకాష్ బైరన్ సప్ప అనిత గుడాల లింగం బీర రామచంద్రం భూమ కిషన్ రామావత్ మంజుల మంగలి సత్తయ్య సామల రవి మహంకాళి కమిటీ సభ్యులుగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వీరిని నియమించినందుకు మంత్రి కొండా సురేఖకు దామోదర రాజనర్సింహా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహితులకు టి పి సి సి కార్యదర్శి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

# ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**కల్హే ర్. 14. జులై ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు గ్రామాలలో ఏ ఒక్క మహిళ కూడా స్వయం ఉపాధి లేకుండా ఉండకూడదని లక్ష్యంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క మహిళ కోటీశ్వరురాలుగా తీర్చిదిద్దాలని దృడల సంకల్పంతో ముందుకు సాగుతుందని నారాయణఖేల్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఎంత దూరమైనా వెళ్తాం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మహిళల సహాయం సహకారాలు అందిస్తామని మహిళలతో ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కేటాయింపు పై దృష్టి సారించాం మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ముందుకు ఉంటుందనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గిరిజ శేట్కర్ , మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ మండల అధ్యక్షులు, వివేకానంద కౌన్సిలర్, పండరీ రెడ్డి మాజీ ఎంపీటీసీ, స్వయం సహాయక సంఘం సభ్యులు, ఐకెపి వివో లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరం

**-అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు**

**అందోలు, జూలై 14, (ప్రజా జ్యోతి):** ్వంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం అని అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. సోమవారం 15వ వార్డులోని రామకోళ్ల గౌరీ అంజయ్య లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సంబంధించిన హామీ పత్రాన్ని అందజేశారు. 15వ వార్డు మున్సిపల్ ఆఫీస్ ఇన్చార్జి కయూముద్దీన్ పర్యవేక్షణలో రామకోళ్ల గౌరీ అంజయ్య లకు మంజూరైన ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసారు. ఈ సందర్భంగా అందోలు-జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ.. మానవ జీవితంలో ప్రధానమైన ప్రాథమిక అవసరం ఇల్లు అని, ఇంటి నిర్మాణం నిరుపేదలకు భారం కావద్దనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేయడం



నిరుపేదలకు గొప్ప వరం అన్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయంతో బడుగు బలహీన వర్గాలకు ఇల్లు నిర్మించుకోవాలనే కల సహకారం అవుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలీద్, మైనార్టీ నాయకులు చోటు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ డి ఎం నరసింహమూర్తిని సేవలు వెలకట్టలేనివి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) 14 జూలై :** మెదక్ జిల్లాలో పనిచేసిన దాదాపు సంవత్సరం కాలం పాటు మెదక్ జిల్లా ఎల్డిఎమ్ గా పనిచేసి హైదరాబాద్ కు బదిలీ అయిన నరసింహమూర్తిని సోమవారం ప్రజావాణి హాల్ నందు కలెక్టర్ శాలువాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంకు మేనేజర్ గా నరసింహమూర్తి బ్యాంకులను సమన్వయపరుస్తూ రైతు రుణమాఫీ,రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణ, ప్రభుత్వ ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచన సలహాలతో విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. యూనిట్ అధికారుల పక్షాన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి



ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

## ప్రజావాణి. నిర్వహణ.కేవలం రెండు సమస్యలపై వినతి పత్రాలు.. తహసిల్దార్.కే.

శివ శ్రీనివాస




**కల్హే ర్. 14.జూలై ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రైతుల ద్వారా కేవలం రెండే సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగింది . ఒకటి అగ్రికల్చర్ మరొకటి భూ సమస్య... రెండు సమస్యలపై స్థానిక కార్యాలయంలో పరిష్కారానికి వినతి సమ్మర్పించడం జరిగింద తహసిల్దార్. కే.శివ శ్రీనివాస్ తెలిపారు. సమస్యల యొక్క పరిష్కారాన్ని త్వరగతీగ అందించడం జరుగుతుందని.ఈ కార్యక్రమానికి కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు., తాసిల్దార్. కే.శివ శ్రీనివాస్.. రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశం. వ్యవసాయ అధికారి వి.వెంకటేశం. గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి. అధికారులు ఉన్నత అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు

## చిల్వర్ లో పారిశుద్ధ్య లోపం....

**కరువైన అధికారుల పర్యవేక్షణ**

**అనారోగ్యం పాలవుతున్న ప్రజలు**

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలేవి....?**



**అల్లాదుర్గం జులై 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ గ్రామపంచాయతీలో పారిశుధ్యం అసవ్యస్తంగా మారింది. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికిని గ్రామాల్లో మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వాపోయారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం మురికి నీరు నిలువ ఉండి ఈగలు, దోమలు వాలి ప్రజలకు హాని కలుగజేస్తున్నాయని అన్నారు. పిచ్చి మొక్కలను సైతం తొలగించడం లేదంటూ ఆగ్రహానికి లోనయ్యారు. ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నారని, నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులపై తగు చర్యలు తీసుకొని ప్రజలు అనారోగ్యంనికి గురి కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు.

## అత్య పాత్య జిల్లా స్థాయి సెలక్షన్

**సిద్దిపేట (ప్రజా జ్యోతి)**



సిద్దిపేట జిల్లా అత్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెలక్షన్ నిర్వహించడం జరుగుతుంది బాల,బాలికాలు 14 విభాగం లో 1-1-2025 నాటి వరకు పుట్టిన వాళ్ళు కి సెలక్షన్ నిర్వహించడం దీనికి జిల్లా ప్రెసిడెంట్ ఇప్ప నర్సింహా నాయుడు, వాయిస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, కోశాధికారి ఎండీ షాదుల్ల, సెక్రటరీ బుస మహేష్, జాయిన్ సెక్రటరీ వెంకటేష్ అందరు 16-7-2025 డిగ్రీ కాలేజీ గ్రౌడ్ లో నిర్వహించడం జరుగుతుంది ఆధార్ కార్డు జిరాక్స్ తెలిపారు

# ప్రజావాణికి 76 దరఖాస్తులు





**సంగారెడ్డి , జూలై 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు . జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దోబూచులాడుతున్న కాంగ్రెస్ ను నిలదిద్దాం

-ఇందిరా పార్క్ వద్ద నేడు జరిగే భారీ ధర్నాలో పాల్గొనుటకు బీసీ బిడ్డలంతా కదిలిరావాలి

-అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**అందోలు, జూలై 14, (ప్రజా జ్యోతి):** జనాభా ప్రాతిపదికన బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో మాట చెబుతూ దోబూచులాడుతుందని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీని నిలదీసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ ధర్నాలో పాల్గొనేందుకు బీసీ బిడ్డలంతా కదలి రావాలని సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ చేతగాకే కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ల అమలుపై రోజుకో మాట చెబుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయినా బీసీలకు జనాభా ప్రాతిపదికన కల్పించాల్సిన 42 శాతం రిజర్వేషన్ల అమలుకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యిందని అన్నారు. దీనిని కప్పి పుచ్చుకునేందుకు ఇప్పుడు అమలుకు సాధ్యం కానీ ఆర్డినెన్స్ పేరుతో మరో నాటకానికి తెరలేపిందని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీని నిలదీసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆందోలు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బీసీ బిడ్డలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మానవత్వాన్ని చాటిన త్రిష రాజనర్సింహా

**జూలై 14 (ప్రజా జ్యోతి):** జాన్సన్ తల్లిదండ్రుల విజ్ఞప్తి పై తక్షణం స్పందించి పినాకిల్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి స్పీచ్ థెరపీ లో అడ్మిషన్ ఇప్పించిన త్రిష రాజనర్సింహా. స్పీచ్ థెరపీ కోసం పినాకిల్ సంస్థ ఇచ్చిన 1లక్ష 70 వేల రూపాయల చెక్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహా జాన్సన్ తల్లిదండ్రులకు అందించారు .- స్పీచ్ థెరపీ శిక్షణ కోసం సాయంగా నిలిచిన మంత్రి దామోదర్ రాజనర్సింహా , త్రిష రాజనర్సింహా గార్లకు జాన్సన్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు **అందోలు,** అందోల్ నియోజక వర్గం లోని రేగోడ్ మండలం పెద్దతాండ లోని నిరుపేద కుటుంబానికి చెందిన వడ్యా జాన్సన్ చిన్నప్పటి నుండి నోటి మాటలు సరిగ్గా రాకపోవడం తో ఆందోళన చెంది స్పీచ్ థెరపీ కోసం స్పీచ్ థెరపీ స్కూల్ లో అడ్మిషన్ ఇప్పించాలని వారి తల్లిదండ్రులు త్రిష రాజనర్సింహా చలించి వడ్యా జాన్సన్ కు స్పీచ్ థెరపీ కోసం నిజాం పేట్ లోని ప్రముఖ స్పీచ్ థెరపీ స్కూల్ పినాకిల్ స్పీచ్ థెరపీ స్కూల్ లో శిక్షణ కోసం అడ్మిషన్ ఇప్పించారు. అవసరమైన డబ్బులను మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిపై ఉన్న అభిమానం తో పినాకిల్



సంస్థ స్పీచ్ థెరపీ కోసం 1లక్ష 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి చేతుల మీదుగా సంగారెడ్డి లోని తన నివాసం లో అందించి అండగా నిలిచారు. స్పీచ్ థెరపీ కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహా, త్రిష రాజనర్సింహా గార్లు అందించిన సాయం పై జాన్సన్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువులు అందుబాటులో ఉంచాం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి), 14 జూలై :** జిల్లావ్యాప్తంగా రైతులకు సమృద్ధిగా 4,500 మెట్రిక్ టన్నుల యూరియా ఇతర ఎరువులు అందుబా టులో ఉంచామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చిలిపిచెడు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. సోమవారం కలెక్టర్ చిలిపిచేడు మండలంలో విస్తృతంగా పర్యటించి ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. ధరల పట్టికలను పరిశీ లించారు. రైతులను విత్తన ధరలపై అడిగితెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండెంట్ ఆధారంగా అవసరానికి తగ్గట్టుగా ప్రభుత్వం ఎరువులు పురుగు మందులు సరఫరా చేస్తుందని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఎరువులు పురుగు మందులు కొరత ఎక్కడ లేదన్నారు. యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయ ఏర్పడిన పక్షంలో సమస్యను పరిష్కరిస్తూ కొత్త సమస్యలు పునరావృతం. కాకుండా చర్యలు చేపట్టామన్నారు. వానాకాలంలో పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని, తెలిపారు. వర్షాకాలం పంటలను జిల్లాలో సమృద్ధిగా పండించుకుని రైతు కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత




**జగదేవపూర్: జూలై 14(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో వట్టిపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు విజయభాస్కరరెడ్డి కూతురు డాక్టర్ భవనాంజలిశ్రీ మొదట స్టైయిా ఫండ్( గౌరవ వేతనం) వచ్చింది. సోమవారం మొదటి వేతనంతో వట్టిపల్లి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడంలో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ మేడం, ఉపాధ్యాయులు బాలనర్సింహారెడ్డి, మల్లయ్య, పరశురాములు, రవి రాజు, స్వామి, సుకృత్, రంజిత్ పాఠశాల చైర్మన్ భవాని చంద్రమౌళి, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి దీన్ :దయాల్ అజీవిక యౌజన ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి

పి.ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

వన మహెూత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తి చేయాలి.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ఈనెల 14 నుండి 18 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు

మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి




**సంగారెడ్డి , జూలై 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం ,పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవీక యోజన కార్యక్రమం పై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించింది అన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు, నిర్మాణ కార్మికులు ,గృహ కార్మికులు, వ్యర్థ పదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు. ార్గెట్ ను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50 కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్ధిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటే అండ్ ప్లాంటేషన్ సంబంధించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వన మహెూత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతి గృహాలను తనిఖీ చేయాలని సేఫ్టీకి సంబంధించి ఆహార నాణ్యతకు సంబంధించి విధిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వారంలో ఒకరోజు ప్రత్యేక అధికారులు కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహెూత్సవం సిద్ధం చేయాలన్నారు. ఈనెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు టు బిహెచ్కె గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి ,డిఆర్ఓ పద్మజరాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో మొలసిన తుంగను వెంటనే తొలగించాలి





పొలంలో మొలసిన తుంగను వెంటనే తొలగించాలి

తుంగ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు


మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

**హుస్నాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణం లోని 7 వార్డు లోని పాత పోస్ట్ ఆఫీస్ వెనుక భాగంలో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూమిలో మొలసిన తుంగతో వార్డు ప్రజలు పలు తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి కోరారు. సోమవారం వార్డు ప్రజలు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగ మీది దూది పువ్వు లగా ఏర్పాడి గాలితో అది కొట్టుకపోతు ఆ భూమి చుట్టూ ఉన్న ఇల్లలోకీ చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. మరి కొంతమందికి తుంగ పువ్వు దుది పువ్వు శరీరం మీది పడంతో ధద్దులగా ఏర్పాడుతున్నాయని అక్కడి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న భూమిలో తుంగ మొలసి దానితో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తుంగ ను వెంటనే తొలగించాలని మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని అయినా మున్సిపల్ అధికారులకు ప్రజల ఇబ్బందులు పట్టింపులేనట్లుగా కనబడుతుందన్నారు. కనీసం ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పట్టించుకోని తుంగను తొలగించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, పార్టీ నాయకులు జెరిపోతుల సునీత, లక్ష్మన్, కాలనీ వాసులు రెమిడీ వెంకట్ రాంరెడ్డి, వెల్దండి శ్రీనివాస్, రామ, సిరికొండ వెంకటేశ్వర్, దేవాదాస్, సర్వస్వతి తదితరులు ఉన్నారు.

# నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయి

ఎజిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 14:** నేడు స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మళ్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయనైనదని ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయల విలువైన రోబోటిక్స్ తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారనీ అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్,టెక్నాలజీ,గణితం మరియు ఇంజనీరింగ్ సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చుననీ అన్నారు,కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ కేంద్రంలో 12 పాఠశాలల సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలియజేశారు,ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో విద్యార్థులచే చేయించాలన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ బాలచంద్రం,రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




**హుస్నాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో సోమవారం చిగురుమామిడి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.